విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 26 - 02 - 2025



# ప్రభుత్వ విధులకు డుమ్మా కొడుతూ సొంత క్లినిక్ ల ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వహణ లో బిజీ

ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏరియా ఆసుపత్రులలో 138 మంది వైద్యులు పనిచేస్తున్నారు అలాగే అనంతపురం సర్వజన ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో 225 మంది వివిధ విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్లు ఖర్చు చేస్తుంది ఎక్కడికక్కడ ఆధునిక ఆసుపత్రిలో వసతులు కావాల్సినవి ఉమ్మడి జిల్లాలు ఏర్పాటు చేసింది వైద్యులకు ప్రతినెల లక్షల్లో వేతనాలు చెల్లిస్తుంది చాలాచోట్ల వైద్యులు డ్యూటీలకు సక్రమంగా రావడం లేదు కొన్ని చోట్ల స్విఫ్ట్ ల వారిగా పని చేయాల్సి ఉండగా కేవలం మొక్కుబడిగా బయోమెట్రిక్ వేసి వెళ్లిపోతున్నారు ఎవరైనా ప్రభుత్వం వైద్యులు 2020 సంవత్సరం తర్వాత డ్యూటీ కి చేరితే వారు ప్రైవేట్ క్లినిక్ లో మరియు ప్రైవేట్ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో పనిచేయకూడదు అన్న ప్రభుత్వ నియమ నిబంధనలు ఉన్నాయి ఎవరైనా ప్రభుత్వ వైద్యులు వారి పేరు మీద ప్రైవేట్ క్లినిక్లు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు చేసి రాత మూలక ఆధారాలతో డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ వి పాల రవికుమార్ కి అందజేస్తే డి సి హెచ్ ఎస్ కార్యాలయం సిబ్బంది రాజకీయ పలుకుబడితో ఫిర్యాదు చేసిన వారి పైనే భౌతిక దాడులు చేస్తూ కుట్రపల్లి వారిపైనే దెబ్బలు తిన్న వారి పైనే పోలీస్ కేసులు కూడా తెలివిగా నమోదు చేయుచున్నారు విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో పనిచేసే ప్రభుత్వ డాక్టర్లతో కుమ్మక్కయి లక్షలలో ముడుపులు తీసుకుంటున్నారు ఎఫ్ ఆర్ ఎస్ వేసి వెళ్లిపోతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో వారి హాజరు పట్టికలో పర్యవేక్షణ చేయాల్సిన డిసిహెచ్ఎస్ గారు పట్టించుకోవడం లేదు కొంతమంది వైద్యులు డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ మానవత్వాన్ని మంట కలుపుతూ వైద్య వృత్తి పై ప్రజలకు ఉన్న భావనను చులకన చేసే విధంగా వైద్యులు వ్యవహరిస్తున్నారు ప్రైవేట్ గా సేవలు అంది స్తూ రోగులతో ముక్కుపిండి ప్రతిరోజు ఫీజుల కింద లక్షల్లో వసూలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేయాల్సిన హౌస్ సర్జన్లు మరియు పీజీ విద్యార్థులు గంటక ఇంత చొప్పున వేతనం మాట్లాడుకుని వారి హెచ్వోడీలు మరియు విభాగాల ప్రొఫెసర్ల ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో వారికి వీలైన టైంను బట్టి రోజుకు నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల ప్రకారం వేతనం ఒప్పందం చేసుకొని ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన వారు ప్రైవేట్ నరసింహులు దర్శనమిస్తున్నారు డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రులపై నిర్లక్ష్యం ఫలితంగా వైద్యులు ఆడిందాట పాడింది పాటగా చలామణి అవుతున్నది డిసిహెచ్ఎస్ పాల రవికుమార్ సామాజిక ఆరోగ్య కేంద్రాలపై కొరవడిన పర్యవేక్షణ మరియు తూతూ మాత్రమే ఆస్పత్రుల సందర్శన పేద ప్రజల ఆరోగ్య సంక్షేమం పట్టని అధికారిగా అతని వైఫల్యాల న ను గుర్తు ఎరిగి గత మాసం రోజుల కిందట సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది నిజాయితీపరుడైన వృత్తి రీత్యా డాక్టర్ అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గారు పలుమార్లు సమీక్ష సమావేశాలలో డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ ఈ భ్రమరాంబికా దేవి మరియు అనంతపురం సర్వజన ఆస్పత్రి సూపరింటెంట్ వెంకటేశ్వరరావు లను తరచూ మందలిస్తూ సోకాజ్ నోటీసులు ఇస్తున్నప్పటికీ అనంతపురం జిల్లాలో పర్యవేక్షణ జరపాల్సిన అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి వారి ఆస్తులను పెంచుకుంటున్నారు తప్ప పర్యవేక్షణ చేయడం లేదన్న విషయం వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది చాలామంది ప్రభుత్వ వైద్యులు వారి వారి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో ప్రారంభించేటప్పుడు వారికున్న పలుకుబడితో కులాల సమీకరణ అయితేనేమి ప్రాంతాల సమీకరణతో అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులతో అట్టహాసంగా లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కొత్తగా ఏర్పాటు చేసిన నర్సింగ్ హోమ్ లను ప్రత్యేక పూజలు చేయించి వారి చేతుల మీదుగా అధికారపక్షం వారితో మంత్రులను అయితే నేమి శాసనసభ్యులైతేనేమి పార్లమెంటు సభ్యులు అయితేనేమి అధికార పార్టీ అండదండలు ఉన్న వారితో అన్ని వసతులతో ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చినట్లు నటిస్తూ ప్రైవేట్ నర్సింగములను ఏర్పాటు చేస్తుండడంతో జిల్లా అధికారులు అలాంటి వారి పైన కన్నెత్తి చూడటానికి కూడా భయపడుతున్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న హౌస్ సర్జన్లు పీజీ విద్యార్థులు ప్రైవేట్ నర్సింగ్ హోమ్లకు డబ్బు ఆశపడి గంటల ప్రకారం వైద్యం చేయడానికి వెళుతున్న ఆసుపత్రి సిబ్బంది కిందిస్థాయి వారు కూడా ఆపరేషన్ థియేటర్లలో వైద్యులకు సహాయం చేయడానికి పోటీలలో గంటకించ చొప్పున ఒప్పందం చేసుకొని వారి వారి పని వేళల్లో ప్రభుత్వ విధులలో భాగంగా నిర్వహించాల్సిన ఆసుపత్రులలో లేకుండా ప్రైవేట్ నర్సింగములలో వారి వారి ఒప్పందం ప్రకారం వేల మంది ఉద్యోగస్తులు క్రింది స్థాయి వాళ్ళు విధులకు డుమ్మా కొట్టి ప్రవేట్ నరసింహములలో పనిచేస్తున్న బీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్ పట్టించుకోవడం లేదు అలాగే డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్ మరియు వారి సిబ్బంది పైన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ ఎ సిరి మేడం గారికి రాతపూర్వక ఫిర్యాదులైతేనేమి మెయిల్ ఐడీకి ఫిర్యాదులైతేనేమి వందల సంఖ్యలో వివిధ ప్రజా సంఘాల నేతలు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగ సంఘాల నేతలు గత కొద్ది మాసాల నుంచి ఫిర్యాదులు వందల సంఖ్యలో పంపుతున్నప్పటికీ ఉన్నతాధికారులు కూడా చుట్టపు చూపుగా విచారణకు వచ్చి వారిని మౌలికంగా మందలిస్తూ ఏమి చర్యలు తీసుకోకుండా కేవలం కొద్దిపాటి సిఫారసులతో వైద్య సిబ్బందికి తాఖీదులుస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు బలంగా విని వస్తున్నాయి ఉమ్మడి అనంతపురం జిల్లా డి సి హెచ్ ఎస్ పరిధిలోని జిల్లా ఆసుపత్రి హిందూపురం ఒక సిడి ఆసుపత్రి మూడు ఏరియా హాస్పిటల్ లో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వందలాది మంది ఉద్యోగులకు గతంలో లక్షలాది రూపాయలు ఒక్కొక్కరితో ముడుపులు తీసుకుని డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ ఇచ్చిన డిప్టేషన్లను రద్దు చేయాలని తాడేపల్లిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఈనెల 20వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది ఫిబ్రవరి 11 12 వ తేదీలలో సిరి మేడము డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్ మరియు సిబ్బందిపై విచారణ అధికారిగా నియమించిన ఏపీ స్టేట్ లెప్రసీ అండ్ ఎయిడ్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై కామేశ్వర ప్రసాద్ మౌలికంగా తెలిపిన దీప్తిఒన్లు వర్క్ ఆర్ల విషయంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ సిరి మేడం సీరియస్ అయ్యి ఫిబ్రవరి 20వ తేదీన తాడేపల్లి నుంచి వాటిని రద్దు చేయాలని డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ ని ఉత్తర్వులలో ఆదేశించింది ఇందులో భాగంగా డిప్టేషన్లను వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఈనెల 21వ తేదీన శుక్రవారం నాడు అనంతపురం డి సి హెచ్ ఎస్ కార్యాలయం నుంచి ఉమ్మడి జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వి పాల్ రవికుమార్ అతని కింద పనిచేస్తున్న జిల్లాలో ఏరియా మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఇప్పటికే పలువురు ఉద్యోగుల డిప్రెషన్లను రద్దుచేసి వారికి గతంలో కేటాయించిన వేతనాలు పొందే స్థానాలకు సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు యధావిధిగా పంపారు అయినప్పటికీ డి సి హెచ్ ఎస్ పరిధిలో కార్యాలయ సిబ్బంది అండదండలతో కొందరు ఉద్యోగులు ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించి సోమవారం నాటికి ఈరోజు వరకు వర్క్ ఆర్డర్లపై పని చేస్తున్నట్లు సమాచారం

## నేరస్తుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి

- చట్టం న్యాయం ఆయనకు రెండు కళ్ళు.
- న్యాయవ్యవస్థ పై జిల్లా ప్రజలకు అపార నమ్మకం కల్పన.
- పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నేటి వరకు కఠిన శిక్షలు విధింపు.
- హరినాథ్ రెడ్డి ని అభినందనలతో ముంచెత్తిన నాయకులు ప్రజలు



ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)

నేరస్తులకు కఠిన శిక్షలు వేయించటంలో ఆ న్యాయవాది దిట్ట. చట్టాలలోసుగు నుంచి తప్పించుకోకుండా పకడ్బందీగా సాక్ష్యాలు ఆధారాలు సేకరించి నేరస్తులకు శిక్ష పడేదాకా ఆ న్యాయవాది వారి గుండెల్లో నిద్రిస్తారు. నేరస్తుల గుండెల్లో ఆయన పేరు చెబితే గుబులు పుడుతుంది. చట్టం న్యాయం ఆయనకు రెండు కళ్ళు. నేరస్తుడు చట్టంలో నుంచి తప్పించుకోకుండా తన తెలివిని వాదనా పటిమతో నేరాన్ని రుజువు చేసి వారికి శిక్ష పడే వరకు చేదోడు వాదోడుగా ఉంటూ న్యాయమే శ్రీరామ రక్షకుడుగా వ్యవహరిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి న్యాయ సేవలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. తన వాదనా పటిమతో దోషులకు కఠిన శిక్షలు పడేలా వాదిస్తున్నందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరి నాథ్ సేవలు సర్వత్రా హర్ష నీయం. దీనితో నేరస్తులు నేరం చేయాలంటే భయపడే పరిస్థితి కలిపిస్తున్న హరినాథ్ సేవలు జిల్లా వ్యాప్తంగా చర్చ చర్చనీ అంశంగా మారాయి.


గత కొంత కాలంగా ఎంతో మంది నేరస్తులకు వ్యతిరేకంగా ఆయన వాదించి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా తన వాదన పటిమతో న్యాయాన్ని నిలబెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది.

నార్పల హత్యకేసులో ఐదుగురికి యావజ్జీవ శిక్ష పడటం శుభ పరిణామం.

నేరస్థులు హత్యచేసి సామాజిక మాధ్యమాల్లో వీడియోలు తీసి భయానక వాతావరణం సృష్టించారు. విచ్చలవిడి నేరాలు చేసేవారికి వ్యతిరేకంగా హరనాథ్ రెడ్డి న్యాయం వైపు నిలబడి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ఒత్తిళ్లు సైతం ఖాతరు చేయకుండా వాదించడంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు అపార నమ్మకం ఏర్పడింది.

హరినాథ్ రెడ్డి ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నేటి వరకు అనేక కేసుల్లో కఠిన శిక్షలు పడ్డాయి . హత్య కేసులో ఐదుగురికి యావజీవ కారాగార శిక్ష విధించడానికి కారకులైన హరినాథరెడ్డిని వైసిపి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు వై రాజశేఖర్ రెడ్డి వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నాయకులు పవన్ కుమార్ రెడ్డి తదితరులుకలసి పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు

## కూడేరు పోలీస్ స్టేషన్ అక్రమ కేసులపై డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు



అనంతపురం, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు డిఐజీ ఉన్నత స్థాయి అధికారులను ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవులు మంగళవారం రోజున మర్యాదపూర్వం కలిసి ఇటీవల కడదరుకుంట గ్రామంలో భూ వివాదంలో ఎస్సీలపై అగ్రకులాల వాళ్లు దళితులపై దాడి చేసినటువంటి సంఘటన వివరాలను క్షుణ్ణంగా డి ఐ జి కి వివరించారు. ఎస్సీలపై అగ్ర కులాలకు చెందిన వాళ్లు ముకుమ్మాడగ దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అదేవిధంగా దళితుల మాను ప్రాణాలను రక్షణ కల్పించాలని కడదరకుంట గ్రామంలో శాంతి భద్రతల పర్యవేక్షిస్తూ రక్షణ కల్పించాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ తరపున బాధితులు కలుపుకుని మంగళవారం రోజున డీఐజీ గారిని కలవడం జరిగింది. అక్కడ దళితుల మీద జరిగిన దాడులును దళితులు వీడియో ఆధారాలతో సహా జరిగిన దాడికి సంబంధించి ఎంతమంది పై అయితే కేసు నమోదు చేయాలని చెప్పామో..... మరి కౌంటర్ కేసుగా అంతేమంది దళితుల 16 మందిపై కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రాజు కేసు నమోదు చేయడం జరిగింది. ఇలాంటి కౌంటర్ కేసులు కట్టకూడదని చెప్పి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నీరు కారిపోతుందని చట్టాలు చెబుతున్న అయినా అయినప్పటికీ సిఐ రాజు మాత్రం అత్యుత్సాహంతో అగ్రవర్ణాల వారికి వంతు పాడుతు దళితులపైనే కౌంటర్ కేసులు పెట్టడం చూస్తూ ఉంటే చట్టం తన చుట్టంలాగా అగ్రవర్ణాల వారికి సహకరిస్తున్నట్లు ఉందని ఇది చాలా బాధాకరమని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న అన్నారు. అదేవిధంగా నిర్లక్ష్యంతో విధులు సక్రమంగా నిర్వహించకుండా ప్రైవేట్ వ్యక్తులతో గంటల తరబడి తన ఛాంబర్లో కూర్చోబెట్టుకుని ప్రైవేట్ వ్యక్తులకు సహకరిస్తూ సివిల్ పంచాయతీలు చేస్తూ మంతనాలు జరుపుతుండడంతో సిఐ పై పల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని విధి నిర్వహణలో విధులను సక్రమంగా నిర్వహించకుండా అక్రమ కేసులు బనాయిస్తూన్నాడని ఆయన అన్నారు. భూ సమస్యను మొదటి నుంచి ఒక పత్రిక విలేకరి అయిన అనంత ప్రభ కూడేరు విలేకరు అయిన ఆదినారాయణ నిజాలు నిర్భయంగా రాస్తున్నందున ఆయన మీద అక్రమంగా కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన పత్రిక సంబంధించిన విలేకర్ ఎక్కడ అన్యాయం జరిగినా కూడా అక్కడ స్పాట్లోకి వెళ్లి ఆ యొక్క సమస్యను ప్రజల ముందు నిలబెట్టడమే విలేఖరి యొక్క బాధ్యత అందులో భాగంగా జరిగినది జరిగినట్టుగా ప్రజలకు పత్రిక రూపంలో చూపిస్తున్నారే తప్ప ఆయన ఆ ఊరు వ్యక్తి కాదు ఆ భూమికి ఆయనకి సంబంధం లేకున్నా ఒక విలేఖరి పైనే కేసు నమోదు చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలని అలాగే దళిత కుటుంబానికి చెందిన అంగన్వాడి వర్కర్ ఆయాలపై కూడా కేసు నమోదు చేయడం ఆశ వర్కర్ ఆయా వారిద్దరూ శనివారం రోజున ఐ సి డి ఎస్ వర్కింగ్ సెంటర్లో ట్రైనింగ్ లో ఉన్న వారి మీద కూడా కేసు నమోదు చేయడం చాలా బాధాకరమని భూమికి సంబంధంలేని వారిని కూడా రాజకీయ పలుకుబడితో తుప్పటి ఈశ్వరయ్య సూచన మేరకు తప్పుడు కేసులు బనాయించిన సిఐ రాజు పై చర్యలు తీసుకోవాలని డిఐజి గారికి ఎస్సీ ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న, మానిటరింగ్ కమిటీ సభ్యులు చిరంజీవులు, జేబీఎన్ జిల్లా స్టాపర్ త్యాగరాజు దళిత నాయకులు డిఐజి గారికి పూర్తి క్షుణ్ణంగా వివరించడం జరిగింది

## గిరిజన సంక్షేమ పాఠశాల,సందర్శించిన యమ్. పి. లక్ష్మి నారాయణ



అనంతపురం, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు పాల్గొన్నారు. అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా వెనకబడినటువంటి, పేద విద్యార్థులకు పదో తరగతిలో మంచి ప్రగతి సాధించాలని, విద్యార్థులకు పరీక్షల్లో ఉపయోగపడు క్వాలిటీ జామెంట్రీ బాక్స్ 55 మంది విద్యార్థులకు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు 40 మంది విద్యార్థులకు క్వాలిటీ పరీక్షల అట్టలను యమ్. పి. అంబికా లక్ష్మి నారాయణ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

యమ్. పి. అంబికా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ పాఠశాల పిల్లల అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ పండు కింద కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఎంపీ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీ రామాంజనేయులు గారు, ప్రిన్సిపల్ శ్రీమతి పార్వతి గారు, ప్రభుత్వ ఆస్పత్రి నెంబర్ శ్రీ నరసింహులు, గుంతకల్ రైల్వే నెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, రీటెడ్ హెచ్ఎం శ్రీ ఆంజనేయులు గారు, శ్రీ రవికుమార్, శ్రీ బందుక రాజా గారు, టిడిపి నాయకులు చెన్నప్ప గారు, మంజునాథ్, లింగారెడ్డి మొదలైన పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పేరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కూడేరు, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)

కూడేరు మండలం లోని ఇప్పేరు గ్రామం లో మంగళవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది. కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. అలాగే రైతూసేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట సంఖ్య నమోదు. రబీ2024-25లో వేసిన వేరుశెనగ, వరి పంటలలో సమగ సస్యరక్షణ మరియు రబీ మరియు వేసవి 2024-25 వేరుశెనగ లో సమగ్ర ఎరువుల యాజమాన్యం కంది సాగుచేసిన రైతుల నుండి పంట సేకరణ ఉద్యాన శాఖద్వారా టమోటా పంట సాగు వేసిన రైతులకు ఆర్థిక సహాయం ఏపీఎం ఐ పి ద్వారా అందుతున్న సూక్ష్మ సేద్య యూనిట్ల మంజరీ ఏం ఆర్ జి ఎస్ ద్వారా అమలవుతున్న పశువుల షెడ్ల గురించీ గ్రామ రైతులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు డీలర్ శివ, ఆంజనేయులు, భీమన్న, ఎర్రి స్వామి, నగేష్, ధార్మిక, రమణ, సంగప్ప,మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ, శ్రీలత మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సింగనమల మండల కేంద్రం ఎస్సీ కాలనీ లో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి కేంద్రం



శింగనమల, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)

2023లో ఎస్సీ కాలనీలో అంగన్వాడి నిర్మాణం పనులు చేపట్టారు. ఈ నిర్మాణానికి మొత్తం రూ.7 లక్షల నిధులు మంజూరు చేశారు. కాని కొంత నిధులు మంజూరు అవడంతో, అర్ధాంతరంగా మధ్యలో పనులు నిలిపివేశారు. ప్రస్తుతం చుట్టూ ముళ్ళ చెట్లతో నిండిపోయి శిథిలావస్తా పరిస్థితిలో ఉన్నట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం నిర్మాణంను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం



యాడికి, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయము వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్నది. శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మితమైన పురాతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయములో ప్రతి ఏటా మార్చి నెలలో బ్రహ్మోత్సవాలను కనుల పండుగగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలు మార్చి ఏడవ తేదీ నుంచి మార్చి 14వ తేదీ వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. అందులో భాగంగా మంగళవారం టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో తాడపత్రి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో ఆలయ ప్రధాన గోపురాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి ఫైర్ స్టేషన్ అధికారులు, ఆలయ నిర్వహకులు, యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బంగారు బాల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



యాడికి, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
యాడికి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గాదంశెట్టి బలరామయ్య ( బంగారు బాల) జన్మదిన వేడుకల్లో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, జానపాటి రాజు,ధృవ నారాయణ,రూపునేని రాజశేఖర్,తాంద్ర విక్రమ్, డి భాష తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు బంగారు బాలాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాడికి మండల వైసిపి నాయకులు




యాడికి, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందుల పట్టణంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం యాడికి మండల వైసిపి సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. యాడికి మండలంలోని పలు విషయాలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో వేళ్ళబోయిన వెంకటేష్, పిన్నేపల్లి శేఖర్ రెడ్డి, చింతలాయపల్లి రోషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నుండి రెండవ సారి ఇప్పేరు చెరువులకు నీరు విడుదల



కూడేరు, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని హంద్రీనీవా కాలువ ద్వారా ముద్దులాపురం, ఇప్పేరు చెరవులకు నీరును రెండవసారి విడుదల చేయడం జరిగింది, ముద్దుల పురం చెరువు నిండి మరువ కొమ్ము ద్వారా, ఇప్పేరు చెరువుకు నీరు వెళుతున్నాయి, ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ అసలే ఎండల కాలం పశువులకు గొర్రెలకు, ప్రజలకు త్రాగునీరు, రైతులకు బోరు బావులు నీరు తగ్గకుండా నీరు ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఆయా గ్రామ ల ప్రజలు తెలియజేశారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ముందు చూపుతో అదనపు నీటీ ని రెండవసారి విడుదల చేయడం జరిగిందని ఆయా ప్రాంత రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఇన్చార్జి హరీష్ బాబు



ధర్మవరం, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన పసులూరి వినోద్ కుమార్ అనే యువకుడి కుటుంబాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ కుమార్ పరామర్శించారు. రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న హరీష్ కుమార్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన వెంటనే, ఆయన పోలీసులు అధికారులకు సమాచారాన్ని అందించి, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సును ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి పోస్ట్‌మార్టం పూర్తి చేయించి, మృతదేహాన్ని వినోద్ కుమార్ యొక్క తల్లిదండ్రులకు అప్పగించారు. హరీష్ బాబు గారు ఈ ప్రమాదంలో మృతిచెందిన యువకుని కుటుంబాన్ని పరామర్శించి, బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "మీరు ఎదుర్కొంటున్న ఈ కష్టమైన సమయంలో మేము మీకు అండగా నిలబడి, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు. ఈ విషాద ఘటనపై హరీష్ బాబు గారు సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## అన్నదాన సేవలో ప్రజాబలంన్యూస్ ఛానల్ అధినేత చందు నాయక్




ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజన హాస్పిటల్ లో మంగళవారం రోజున ప్రజాబలం లైవ్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో అధినేత ప్రజాబలం చందు నాయక్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృదులకు, ఆనాదులకు ప్రజాబలం లైవ్ న్యూస్ ఛానల్ సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు చేస్తూ బాసటగా నిలుస్తోంది.కరోనా సమయం లో చందూ నాయక్ ప్రజల వెంట ఉండి వారికి చేదోడు వాడోడు గా ఉంటూ సేవల%శీ%దించారు.ప్రజల పక్షాన వాకాల్తా పుచ్చుకొని పత్రిక, లైవ్ ఛానల్ సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు సంపాదించుకొంటోంది.అనాధలకు, పండుటాకులకు అన్నదాన సేవల్లో తరించిన చందూ నాయక్ సేవలకు జిల్లా ప్రజలు హాట్సప్ చెబుతున్నారు. సహాబాష్ చందూ నాయక్ అంటూ ప్రశంసల జల్లుల్లో ముంచేత్తారు

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సంగమేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎండోమెంట్ అధికారులు



కూడేరు, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామికి మహాశివరాత్రి శుభ సందర్భముగా ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు స్వామివారికి పాలాభిషేకం అభిషేకం, రుద్రాభిషేకం తదితర అభిషేకాలను నిర్వహించారు. మహాశివరాత్రికి సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివస్తున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సన్నిధిలో భద్రత, విద్యుత్, సాగునీరు, ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు తెలియజేశారు. అలాగే మహాశివరాత్రి నీ పురస్కరించుకొని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయమును ఆలయ అధికారులు ఆలయం ప్రాంగణము సుందరముగా తీర్చిదిద్దారు, వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్టు ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి మహాశివరాత్రి సందర్భంగా 26-2-2025 తేదీన బుధవారం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పంపనూరు క్షేత్రం లో వెలిసిన శ్రీ మంజునాథ స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు అనగా తెల్లవారు 5-30 గంటలకు కు కైలాసద్వార ప్రవేశము ఉదయం 7-30 గంటలకు కు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఉదయం 11:00 గంటలకు రుద్ర హొమం సాయంత్రం 6-30 గంటల నుండి శివ పార్వతుల కళ్యాణం మరియు యామ పూజలలో భాగంగా సాయంత్రం 6-00 గంటలకు రాత్రి 9-00 గం ఎఎ కు అర్ధరాత్రి 12-00 గం ఎఎ కు మరియు గురువారం తెల్లవారు 3-00 గం ఎఎ కు ఉదయం 6-00 గం ఎఎకు రుద్రాభిషేకం నిర్వహించబడును .
కావున రుద్రాభిషేకం నందు పాల్గొను భక్తులు సమయానికి ముందే టికెట్లు పొందవలెనని కోరుచున్నాము. భక్తాదులు పై మహాశివరాత్రి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులగుదురని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవం విజయవంతం చేయండి... బండారు లీలావతి,రవికుమార్



శింగనమల, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో వెలసిన అతి పురాతనమైన శ్రీ భవాని శంకర దేవాలయంలో ఈనెల 26వ తేదీన అనగా బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 8 గంటల నుండి 9:10 నిమిషాల వరకు కన్యాలాగ్న శుభ పుష్కరాంశం నందు శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి మరియు బండారు రవికుమార్ తెలియజేశారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శివ,పార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి లక్షా యాభై వేల రూపాయలతో ప్రసిద్ధి చెందిన శిల్ప కళాకారులతో రూపొందించిన శివపార్వతుల విగ్రహాలను భవాని శంకర దేవాలయ కమిటీకి అందజేసినట్లు తెలిపారు.శ్రీ శివపార్వతుల కళ్యాణ ఉత్సవంనకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొంటారన్నారు.ఈ కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కళ్యాణ మహొత్సవం భాగస్వాములై శివపార్వతుల అశీస్సులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ చంద్రమౌళేశ్వర రథోత్సవ ఆహ్వాన గోడ పత్రికలను ఆవిష్కరించిన వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు



ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
ఉరవకొండ గవిమఠం సంస్థానం నందు మార్చి నెల తొమ్మిదవ తేదీ ఆదివారం జరుగు రథోత్సవ ఆహ్వాన గోడ పత్రిక లను సహాయ కమిషనర్ కె.రాణి చేతుల మీదుగా వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు విడుదల చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమలు కలిగి ఉండి ఘన చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ చంద్రమౌళేశ్వర రథోత్సవం నకు చుట్టూ పక్కల రాష్ట్రాల నుండి కాక సుదూర ప్రాంతాల నుండి కూడా రావడం జరుగుతుందని తెలిపారు.
ఉరవకొండకు తలమానికంగా ఉన్న ఈ రథోత్సవ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం మాదిరి కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారు, స్వచ్ఛంద సంస్థల వారు గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొనాలన్నారు. అలాగే మరుసటి రోజు లంకా దహనం తదితర కార్యక్రమాలలో కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం నాయకులు ఆర్డీటీ మల్లికార్జున, గంగాధర్, నాగన్న గౌడ్, నిరంజన్ గౌడ్ బొజ్జప్ప, ఆమిద్యాల యోగేష్ స్వామి, రాకెట్ల వీరేశ్ స్వామి, మోపిడి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాతి దూలం పోటీలకు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే..



పామిడి, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం వంకరాజు కాలవ పంచాయతి నెమలపల్లి గ్రామం నందు శ్రీ శ్రీ. ఎర్రితాత పక్కిరప్ప స్వామి రదోత్సవం సందర్భంగా రాతి దూలం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్, యువనేత గుమ్మనూరు ఈశ్వర్ 50,వేల రూపాయలు ప్రకకటించడం జరిగింది. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణ టీడీపీ ముఖ్యనేతలు నెమలపల్లి గ్రామానికి వెళ్లి గెలుపొందిన వారికి 50 వేల రూపాయలు బహుమతి అందించడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అందుబాటులో లేనందున తమ చేత ఈ బహుమతి అందించడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమం కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ, కాయల మహేష్, బొమ్మ మోహన్, లక్ష్మీనారాయణ, మజ్జిగ రాజశేఖర్,సుబ్బారెడ్డి, లక్ష్మన్న,సుబ్రహ్మణ్యం,మజ్జిగ చంద్ర,ఖాదీర్,తదితరులు పాల్గొన్నారు..

## శివలింగం, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



శింగనమల, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)
మండల పరిధిలోని నాగుల గుడ్డంగ్రామంలో 200 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఉన్న గుడి స్థితిలావస్థలో ఉన్న అతి పురాతనమైన గుడి సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో శివలింగం ,నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిపించారు అభిషేకం, కుంకుమార్చన, పాలభిషేకం, పెద్ద ఎత్తున హొమం జరిపించారు అనంతరం భక్తులకు పెద్ద ఎత్తునఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల నుండి భక్తులుహాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో దాసరి వెంకటరమణ ధర్మపత్ని శ్రీదేవి, సూరన్న ధర్మపత్ని రత్నమ్మ, ఈశ్వరయ్య ధర్మపత్ని నాగలక్ష్మి, నారాయణరెడ్డి ,శ్రీనివాసులు , ఈశ్వరయ్య ,పద్మనాభయ్య, ఎర్రి స్వామి, నల్లయ్య ,రాధాకృష్ణ, పెద్దిరెడ్డి, తదితరు ఉపాల్గొన్నారు

## సామాజిక పింఛన్లు వెరిఫికేషన్ .



శింగనమల, ఫిబ్రవరి 25 (అనంతప్రభ)
మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సామాజిక పింఛన్ వెరిఫికేషన్ చేశారు. మంగళవారం డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతివారం ఒక వైద్యుడు మూడు రోజులు పాటు ప్రతిరోజు 50 సామాజిక పింఛన్లు వెరిఫికేషన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 80 వేల పెన్షన్లు వెరిఫికేషన్ జరుగుతున్నట్లు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి జూన్. జూలై వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తరిమెల సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ హరిణి. కల్లుమడి డిజిటల్ అసిస్టెంట్ అరుణ్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి



కూడేరు, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు,పార్టీ శ్రేణులు, తరలి రావడంతో అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి తన స్వగృహానికి దగ్గరి మండల మైన కూడేరు నుండి వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ నిలిపివేత



ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
ఉరవకొండ సబ్ డివిజన్ పరిధిలోని ఉరవకొండ, కనేకల్, విడపనకల్ గ్రామాల ప్రజలకు విద్యుత్ శాఖ ఈనెల 27న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 27 గురువారం 38 /11 కె.వి ఫీడర్ కు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోదారులు గమనించాలన్నారు. ఈ విషయం పై విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## ఉరవకొండ పోలీస్ గ్రౌండ్ నందు సినీ నృత్యాల అమ్మ తొలి దైవం కార్యక్రమం

ఉరవకొండ, ఫిబ్రవరి 25 (అనంత ప్రభ)
మంగళవారం రోజున శివరాత్రి పండుగ జాగారణ సందర్భంగా సా 7.30 గంటలకు ఉరవకొండ పోలీసు గ్రౌండ్ నందు ఉరవకొండ పోలీసు శాఖ మరియు "అమ్మ తొలి దైవం సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ" అధ్వర్యంలో శాస్త్రీయ, సినీ నృత్యాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ఆనందించాలని కోరుచున్నాము. పోలీసు శాఖ ఉరవకొండ

AP 4PG 26 02 2025 WEDNESDAYqxp_Layout 1 25-02-2025 09:59 PM Page 3









# డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

దయాబెటిస్ ఉంటే...

మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా దయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %సూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

# వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్ చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి

అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు

తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



# తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షంచడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..

నిమ్మరసం వంటి నేచరల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 - 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..

దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 - 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..

కలబందలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

# ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!

ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వేసవిలో అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అద్యయనాలు చెబుతున్నాయి.


ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్దంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్దాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్ధరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిస్తున్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.



# స్విమ్ సూట్‌లో సాక్షి అగర్వాల్.. నెవ్వర్ బిఫోర్ గ్లామర్ షోతో బిగ్‌బాస్ బ్యూటీ..!





మెగా రియాలిటీ షో బిగ్‌బాస్ ద్వారా పాపులర్ అయిన నటీనటులు మనదేశంలో ఎంతో మంది ఉన్నారు. వీరిలో అందాల భామ సాక్షి అగర్వాల్ కూడా ఒకరు. నటనతో పాటు అందంతోనూ ఈ అమ్మడు సెగలు రేపుతుంటారు. తమిళనాట క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్.. సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటో షూట్‌లతో టాప్ లేపుతుంటారు. తాజాగా ఆమె చేసిన ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే..

20 జూలై 1990న ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్‌లో జన్మించిన సాక్షి అగర్వాల్ చెన్నై, బెంగళూరులలో చదువుకున్నారు. అనంతరం మార్కెటింగ్ కన్సల్టెంట్‌గా కెరీర్ ప్రారంభించిన సాక్షి మాలిక్.. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టీసీఎస్‌లో ఉద్యోగం చేశారు. అయితే ఓ ఛారిటీ షో కోసం మోడలింగ్ చేస్తున్న క్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన దర్శకులు పలు వాణిజ్య ప్రకటనల్లో అవకాశాలిచ్చారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ సూర్యతో కలిసి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌కు చేసిన యాడ్ ఫిల్మ్ సాక్షి కెరీర్‌ను మలుపు తిప్పింది.

2013లో ఉద్యోగానికి స్వస్తి చెప్పిన సాక్షి మాలిక్.. నటిగా స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. తొలుత మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటించిన సాక్షి.. నయనతార - ఆర్యలు నటించిన రాజారాణిలో ఓ చిన్న పాత్రలో మెరిశారు. ఆ తర్వాత కన్నడలో సాఫ్ట్‌వేర్ గండ, యూగన్, తిరుట్టు వీసీడీ తదితర చిత్రాల్లో నటించారు. ఈ క్రమంలో కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన కాలాలో ఆయనకు కూతురిగా అలరించింది. అనంతరం విశ్వాసం, సింర్డెల్లా, అర్నామనై 3, భఘీరా తదితర చిత్రాల్లో సాక్షి నటించారు. 12 ఏళ్ల కెరీర్‌లో తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నటించారు సాక్షి అగర్వాల్. ప్రస్తుతం ఆమె గెస్ట్ చాప్టర్ 2, ది నైట్ చిత్రాల్లో నటిస్తున్నారు.

తమిళ బిగ్‌బాస్ సీజన్ 3లో కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చిన సాక్షి అగర్వాల్ .. తన మైండ్ , అందంతో హౌస్‌కు గ్లామర్ సోగసులు అద్దారు. దాదాపు 49 రోజుల పాటు బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న సాక్షి తుది వరకు వెళ్లలేకపోయారు. అయితే బిగ్‌బాస్ ద్వారా ఆమె బుల్లితెర ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తన చిన్ననాటి స్నేహితుడు నవనీత్‌తో ప్రేమలో పడి, ఆయనను పెళ్లి చేసుకున్నారు సాక్షి. ఈ ఏడాది జనవరి 2న గోవాలోని ఓ విలాసవంతమైన హోటల్‌లో జరిగిన వీరి పెళ్లి వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించింది. ప్రస్తుతం భర్తతో కలిసి హనీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు సాక్షి అగర్వాల్.

సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే సాక్షి అగర్వాల్.. ఎప్పటికప్పుడు తన సినిమాలు, షోలు, ఇతర వ్యక్తిగత వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. తాజాగా బ్లాక్ కలర్ స్విమ్ సూట్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఇంకేందుకు ఆలస్యం సాక్షి అందాలపై మీరూ ఓ లుక్కేయండి.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# వెంటాడుతోన్న గేమ్ ఛేంజర్.. దిల్‌రాజుపై కేసు, 350 మంది మూకుమ్మడిగా





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ - క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ ఎన్నో అవాంతరాలను దాటుకుని సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే మిక్స్‌డ్ టాక్ కారణంగా ఈ సినిమా దారుణ పరాజయాన్ని మూటకట్టుకుంది. అయినప్పటికీ చరణ్ - శంకర్ క్రేజ్‌తో పడుతూ , లేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే నిర్మాత దిల్‌రాజ్‌కు ఇప్పటికీ గేమ్ ఛేంజర్ షాకుల మీద షాకులిస్తోంది.

గేమ్ ఛేంజర్ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, అంజలి , ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దాదాపు రూ.450 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో గేమ్ ఛేంజర్ నిర్మించారు దిల్‌రాజు. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో పాటు దిగ్గజ దర్శకుడు శంకర్ తన కెరీర్‌లోనే తొలిసారిగా ఓ స్ట్రెయిట్ తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించిన నేపథ్యంలో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

అయితే మార్నింగ్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న గేమ్ ఛేంజర్‌కు సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం మరింత దెబ్బ తీసింది. కొందరైతే ఏకంగా గేమ్ ఛేంజర్ హెచ్‌డీ ప్రింట్‌ను తీసి ఆన్‌లైన్‌లో స్ట్రీమింగ్ చేయడంతో ఈ సినిమాపై భారీ ఎఫెక్ట్ పడింది. ఇక సినిమా ఫస్ట్ డే కలెక్షన్స్ విషయంలోనూ దుమారం రేగింది. కావాలని ఫేక్ కలెక్షన్స్ వేశారంటూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిసింది. ఈ సినిమాతో నిర్మాత దిల్‌రాజ్ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు.

గత కొన్నేళ్లుగా సరైన హిట్ లేని దిల్‌రాజు.. ఖర్చుకు వెనుకాడకుండా గేమ్ ఛేంజర్‌ను నిర్మించారు. అయితే ఈ సినిమా అనుకున్న స్థాయిలో సక్సెస్ కాకపోగా ఆయనను పీకల్లోతు అప్పుల్లో ముంచెత్తిందని ఫిలింనగర్ టాక్. మూలిగే నక్క మీద తాటికాయ పడిన చందంగా దిల్‌రాజు నివాసం, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించడం టాలీవుడ్‌లో కలకలం రేపింది. అయితే ఇదే సంక్రాంతికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం లాభాల పంట పండించడంతో దిల్‌రాజు కాస్తంత కోలుకున్నారు.

తాజాగా ఈ స్టార్ ప్రొడ్యూసర్‌కు మరో గట్టి షాక్ తగిలింది. తమకు ఇవ్వాల్సిన పేమెంట్ ఇవ్వలేదంటూ దిల్‌రాజుపై కొందరు జూనియర్ ఆర్టిస్టులు కేసు పెట్టారు. గేమ్ ఛేంజర్ సినిమాలో పనిచేసేందుకు 350 మంది ఆర్టిస్టులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరికి రోజుకు రూ.1200 చొప్పున పేమెంట్ ఇస్తామని కో డైరెక్టర్ స్వర్గం శివ హామీ ఇచ్చారట. అయితే సినిమా రిలీజై రోజులు గడుస్తున్నా నేటి వరకు ఆ డబ్బులు చెల్లించకపోవడంతో ఈ 350 మంది జూనియర్ ఆర్టిస్టులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కి తమకు న్యాయం చేయాల్సిందిగా ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరి దీనిపై దిల్‌రాజు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com